సంతనూతలపాడు,
తేదీ .

To,

శ్రీ టీజేఆర్ సుధాకర్‌బాబు గారు,
సంతనూతలపాడు నియోజకవర్గం శాసనసభ సభ్యులు,
సంతనూతలపాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం

From,

సంతనూతలపాడు నియోజకవర్గం వడ్డెరలు

గౌరవనీయులైన సంతనూతలపాడు నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ టీజేఆర్ సుధాకర్‌బాబు గారికి,

విషయం: వడ్డెర్ల న్యాయమైన ST డిమాండు పై అధ్యయనం చేసి, అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపి, అక్కడ కూడా బిల్లు పాస్ అయ్యే దిశగా ఒత్తిడి తేవాలని ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులకు విన్నపం

అయ్యా,

వడ్డెర మరియు వివిధ పేర్లతో, భరత ఖండం అంతా విస్తరించియున్న మేము, దేశంలోని కట్టాడాలన్నీ మా రక్తం మరియు చెమటతో నిర్మించిన, అతి పెద్ద సంచార, నిర్మాణ శ్రామిక తెగలము.

బ్రిటిష్ పాలనలో, మమ్మలను, నేర జాతులుగా(క్రిమినల్ ట్రైబ్స్) ముద్రించడం వల్ల, క్రమంగా, సాంఘిక దోపిడీకి గురికాబడ్డాము. ఇలాంటి తెగలకు, స్వతంత్రానంతరం, 1952 లో DNT లుగా పేరు మార్చినప్పటికీ, చెప్పుకోదగ్గ చేయూత లభించక, మేము, అన్ని రంగాల్లో వెనకబడిపోయాము.

1976 SC/ST యాక్టు ద్వారా, చాలా రాష్ట్రాల్లో వడ్డెరలు, SC/ST లుగా గుర్తింపు పొందారు. ఇదే 1976 SC/ST యాక్టు, ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోని DNT లను ST లు గా గుర్తించి, మా వడ్డెర్లను మాత్రం విస్మరించడంతో, BC లుగానే మిగిలిపోయాము. 1976 నుండి, మా తెలుగు వడ్డెర్లు, ST కోసం పోరాడుతూనే ఉన్నారు. ఏ కులం లో లేనటువంటి, శారీరక హింస మరియు ప్రాణాపాయ ప్రమాదాలతో కూడిన వృత్తి లో ఉన్న మా వడ్డెరలకు, BC లో అందించే చేయూత చాలక, వృత్తి సంబంధిత సాంఘిక సమస్యల ఊబిలో చిక్కుకు పోతున్నాము. విద్య, ఆర్థిక, ఉపాధి మరియు రాజకీయ రంగాల్లో వెనకబడ్డ మేము, చెప్పుకునే దిక్కులేక పోవడం వల్ల, సంఘంలో దాడులకు కూడా గురి అవుతున్నాము.

జాతీయ పార్టీలతో సహా, అన్ని ముఖ్య పార్టీలు, తెలుగు వడ్డెర్ల ST హక్కుకు మద్దతు పలకడమేకాదు, ఇప్పటికే AP లో వడ్డెర్లను ST లో చేర్చేందుకు, ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీ ప్రారంభించిన అధ్యయన పర్యటనల(AP Dept. of Social Welfare G.O. Ms. No 173 dated 01-10-2018) నేపథ్యంలో, త్వరితంగా ఈ ప్రక్రియను పూర్తి చేసి, అసెంబ్లీలో వడ్డెర్ల ST అర్హత తీర్మానం చేసి, పార్లమెంట్ కు పంపాలని, సవినయంగా, మా గౌరవ శాసనసభ్యునికి విన్నపించుకుంటున్నాము.

మా బ్రతుకులు బాగు పడాలంటే, నిర్దిష్ట వనరులు సమకూర్చి, మెరుగైన విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్ తో పాటు, మాకు అట్రాసిటీ చట్ట రక్షణ కూడా ఇవ్వగల మరియు మేము న్యాయంగా ఉండవలసిన ST జాబితాలో మమ్మలను చేర్చే విధంగా, మీరు అసెంబ్లీలో మా ST హక్కు పై మాట్లాడి, అసెంబ్లీ తీర్మానం చేసి, పార్లమెంటు లో కూడా బిల్లు పెట్టి ST లో చేర్చే విధంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ధన్యవాదములతో,

ఇట్లు,

సంతనూతలపాడు నియోజకవర్గం వడ్డెరలు

Note: సంతనూతలపాడు నియోజకవర్గం వడ్డెరల పేరు, ఫోన్ నంబర్ మరియు సంతకాలతో కూడిన పత్రాలను ఈ విజ్ఞప్తికి జత చేస్తున్నాము.